# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 29 సెప్టెంబర్ 2024, పేజీలు 07


## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'వరల్డ్ విజన్ ఇండియా' ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రాఘవేంద్ర పబ్లికేషన్స్ పదవ తరగతి స్టడీ మెటీరియల్‌నుశనివారం కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ అందజేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు సిద్ధం కావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లక్ష్మణచందా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 364 మంది పదవ తరగతి విద్యార్థులకు సరిపడినన్ని పుస్తకాలు ఏరియా డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేసిన వరల్డ్ విజన్



ఇండియా ఎన్జీవో సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు మరిన్ని ఎన్జీవో సంస్థలు ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ వినియోగించుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రవీందర్ రెడ్డి, ఎన్జీవో ప్రోగ్రాం అధికారి వై.బ్రహ్మన్న, ఎన్జీవో ప్రతినిధులు అంబేద్కర్, హంగమన్న, ఎస్ ఆర్ పబ్లికేషన్స్ ప్రతినిధి సాయినాథ్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి,28సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్ :**

వీధి కుక్కల కారణంగా వ్యాప్తి చెందే రేబిస్ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ రాబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన



కలిగి ఉండాలని అన్నారు. పెంపుడు జంతువులకు సమయానుసారంగా తప్పనిసరిగా రేబిస్ వ్యాక్సినేషన్ చేయించాలని, కుక్క కరిచినప్పుడు వెంటనే రేబిస్ వ్యాక్సినేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఆలస్యం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో రోజుకు 40 నుండి 50 వీధి కుక్కల వరకు సర్జరీ చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా పునరుత్పత్తిని నియంత్రించవచ్చుని, వీధి కుక్కల విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో గల వీధి కుక్కల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పెంపుడు జంతువులకు ఉ చిత రేబిస్ వ్యాధి నివారణ టీకాలను వేయించడం జరిగిందని, పెంపుడు జంతువుల యజమానులు వారి కుక్కలు, పిల్లుల వివరాలు మున్సిపాలిటీ / గ్రామపంచాయతీ కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రతి సంవత్సరం సకాలంలో వ్యాధి నివారణ టీకాలు వేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి రేబిస్ వ్యాధి దినోత్సవం ప్రాముఖ్యత, వ్యాధి నివారణ మార్గాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మంచిర్యాల పశు వైద్యాధికారి డా.శంకర లింగం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పెంపుడు జంతువుల యజమానులు, జంతు ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను

# విజయవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని జోడెన్ ఘాట్‌లో అక్టోబర్ 17వ తేదీన నిర్వహించనున్న కొమురం భీమ్ 84వ వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి



విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం జోడెన్ ఘాట్ లో గల మ్యూజియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. డి.వి.శ్రీనివాసరావు, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, ఖానాపూర్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు, డి. ఆర్. ఓ. లోకేశ్వర్ రావు, కుమ్రం సోనేరావుతో కలిసి 29 శాఖల అధికారులు, కమిటీ నాయకులతో వర్ధంతి వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను అధికారులు, కమిటీ నాయకులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. ఆదివాసి, గిరిజనుల ఆరాధ్య దైవం, జల్-జంగల్-జమీన్ నినాదంతో ఆదివాసీల అభివృద్ధి కొరకు వీరోచితంగా పోరాడిన వీరుడు కొమురం భీమ్ అని, ఆయన వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, విద్య, పోలీసు శాఖల సమన్వయంతో కార్యక్రమాల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు చేపట్టాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జోడేన్ ఘాట్ తో పాటు పరిసర గ్రామాలు, ప్రాంతాలలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయంగా అందించేలా చూడాలని తెలిపారు. తరువాయి..2లో

## విలువలు మరిచిన

# ఆధునిక విద్యా

**బోథ్, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

సమాజ నిర్మాణం తరగతి గదిలోనే ప్రారంభం అవుతుందని నమ్మి, ఎందరో మేధావులు ఎన్నో గొప్ప గొప్ప పదవులు విడిచి పెట్టి ఉపాధ్యాయులుగా మారి తమ జీవితాలను పూర్తిగా విద్యార్థుల మధ్యనే గడపడానికి అంకితం చేశారు.మరి అలాంటి గొప్ప సమాజంను తయారు చేయగల సత్తా నేటి ఆధునిక విద్యా వ్యవస్థ కు ఉందా అంటే ఖచ్చితమైన సమాధానం చెప్పలేని పరిస్థితి.

6లో



సూర్య



# కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**



గ్రామీణ నీటిపారుదల శాఖ, పవర్ గ్రిడ్, మిషన్ భగీరథ శాఖల సమన్వయంతో ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, సాధారణ అవసరాలకు నీటి సరఫరా చేయాలని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు హాజరయ్యే ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రజలకు ఆహార ఏర్పాట్లు చేయాలని, జి. సి. సి. ఉట్నూర్ ఆధ్వర్యంలో ఆహారం సరఫరా చేయాలని, రోడ్లు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో వాహనాల పార్కింగ్, అవసరమైన ప్రాంతాలలో ర్యాంపుల ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఈ.ఈ. ఆధ్వర్యంలో టెంట్లు, రహదారులలో గుంతల పూడ్చివేత, మ్యూజియంలో ఫ్యాన్లు, లైట్లు ఇతర మరమ్మత్తులు, భూమి చదును, భారీ కేడ్ల ఏర్పాటు, హట్టి నుండి జోడేఘాట్ వరకు రోడ్ల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, అత్యవసరం కొరకు 2 జనరేటర్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్. టి. సి. శాఖ ఆధ్వర్యంలో ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజల కొరకు ఆయా జిల్లాల అధికారుల సమన్వయంతో బస్సులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 108, 104 అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సంచార మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఒక కుటుంబం లాగా బాధ్యతగా వ్యవహరించి మంచి వాతావరణంలో వేడుకలను విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ జోడెన్ ఘాట్ లో మ్యూజియం, కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం 56 లక్షల 70 వేల రూపాయల వ్యయంతో 27 ఇండ్లు నిర్మించడం జరిగిందని, ఈ ప్రాంతంలోని 350 కుటుంబాలకు దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జోడెన్ ఘాట్‌లోని దర్బార్ నిర్వహించు ప్రాంతం, హెలీ ప్యాడ్, వాహనాలు నిలుపు ప్రదేశాలను పరిశీలించారు. వర్ధంతి వేడుకలు, దర్బార్ కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు సమన్వయంతో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్, కన్వీనర్ పెందూర్ మోతిరామ్, కమిటీ నాయకులు కనక ప్రభాకర్, మడావి రఘునాథ్, జగన్నాథరావు, ఆత్రం లక్ష్మణరావు, రాయి సెంటర్ జిల్లా సార్ మెడి సీతారాం, కుమ్రం సూరు వర్ధంతి కమిటీ చైర్మన్ మడావి రాజు, పర్ధాన్ సంఘం నాయకులు పెందోర్ సుధాకర్, నాయక్ పోడ్ సంఘం నాయకులు, ఆదివాసీ నాయకులు, మాజీ జెడ్.పి.టి.సి. షడ్మకి ద్రుపదబాయి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద

### - నిర్మల్ జిల్లాలో పర్యటన
### - కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము , జూనియర్ కళాశాలను తనిఖీ



**నిర్మల్ ,సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

నాలుగు రోజుల పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద నిర్మల్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము , జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటశాల, టాయిలెట్స్ తోపాటు.. బియ్యం, కూరగాయలు, ఇతర వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో ఏకాతంగా మాట్లాడి వారికున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సబ్జెక్ట్ లకు సంబంధించి అధ్యాపకుల కొరత ఉందన్న విషయాన్ని విద్యార్థినులు మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా కొన్ని రకాల సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థినులు చైర్ పర్సన్ నేరెళ్ళ శారదకి వివరించారు. విద్యార్థుల విన్నపాలకు సానుకూలంగా స్పందించిన చైర్ పర్సన్ శారద తక్షణమే సమస్యలు పరిష్కరించాల్సిందిగా డీఈఓ ను ఆదేశించారు. మహిళలకు కమీషన్ ఏవిధంగా అండగా ఉంటుందో విద్యార్థినులకు వివరించారు. మహిళల సమస్యలపై మహిళా కమీషన్ కు ఫిర్యాదు చేయాల్సిన నెంబర్లను క్లాస్ బోర్డ్ పై రాసి మహిళలందరికి తెలియజేయాల్సిందిగా విద్యార్థులకు సూచించారు.

### విద్యార్థినికి మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ఉచిత వైద్య సాయం

నిర్మల్ పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని అస్వస్థతతో బాధపడటం చూసి చలించిపోయిన చైర్ పర్సన్ నేరెళ్ళ శారద స్థానిక నిర్మల్ న్యూరో హాస్పటల్ డాక్టర్ నరసింహ రెడ్డికి విద్యార్థినికి వైద్యం సాయం అందించాల్సిందిగా కోరారు. ఆ విద్యార్థినికి వైద్యం పర్యవేక్షణ చూడాల్సిందిగా డీఈఓ,సంబంధిత ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించిన చైర్ పర్సన్ నేరెళ్ళ శారద. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుని కుమారుడి చికిత్సకు ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియ ఆర్కే పి సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు గాజుల రామస్వామి కుమారుడు జి సాయి



చరణ్ (16) అనారోగ్యానికి గురై వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు, అతని ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా సివిల్ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు 36,700/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని డి.వై.ఎస్.ఈ శ్రీధర్ చేతుల మీదుగా నగదు రూపాన ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జె ఈ దేవ్ కుమార్, సీనియర్ సూపర్వైజర్ రబ్బ శ్రీనివాస్, సూపర్వైజర్ సమ్రాన్, వెంకటస్వామి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ ముకుంద రెడ్డి, నీలం శ్రీనివాస్ గౌడ్, సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తుది దశ ఓటర్ల జాబితా విడుదల

**నార్నూర్ ,సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

తుది దశ ఓటర్ల జాబితాను మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ కుమ్ర మూతిరాం



శనివారం విడుదల చేశారు. మొదటి దశలో ఓటర్ల జాబితాను గతంలో విడుదల చేసి అభిప్రాయాలు సేకరించామన్నారు. సవరణలు చేసిన తుది జాబితాను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఓటర్లు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ.కి సన్మానం

**నార్నూర్,సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల నూతన ఎంఈఓ. పవార్ అనితని నార్నూర్ మండల మధ్యాన భోజన కార్మికులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాన భోజన రాష్ట్ర సభ్యుడు ఝాడే.నాందేవ్, నార్నూర్ మండల మధ్యాన భోజన అధ్యక్షురాలు ఝాడే. తాయి,మన్నలబాయి,శక్రవంతినాయి,సుస్మితా, లలితాబాయి,వినా బాయి, దేవిదాష్, మెస్రం పిరాజి, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ ఎలక్షన్‌లో రెండోసారి విజయం సాధించిన కట్ట రామ్ కుమార్

**బెల్లంపల్లి టౌన్ సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

ఆటో యూనియన్ అధ్యక్ష పదవి, ముగియడంతో శనివారం తాపీ సంఘంలో సజావుగా సాగిన బెల్లంపల్లి ఆటో యూనియన్ ఎన్నికలు తీవ్ర కంటకు నేటితో తెర, మొత్తం 380 ఓట్లు పోలు కాగా, అధ్యక్ష పదవికి నిలుచున్న ఇద్దరు అభ్యర్థులు కట్ట రామ్ కుమార్ కు 228 పిల్లి ఆనందుకు 152 ఓట్లు వచ్చాయని ఈ ఎలక్షన్లలో కట్ట రామ్ కుమార్, గెలిచినట్టుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ప్రకటించడం జరిగింది. ఆటో యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ, బెల్లంపల్లి ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్‌కు



పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా తన గెలుపు కోసం నెల రోజుల నుండి కృషిచేసిన ఆటో జేఏసీ నాయకులకు, తమ తోటి ఆటో యూనియన్ సభ్యులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో నేను ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటానని డ్రైవర్ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై దృష్టి సారించాలి.
## - బిజెపి,జిల్లా అధికార ప్రతినిధి కేంద్రీ లక్ష్మణ్

**సిరికొండ సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండల లోని రాంపూర్ గ్రామంలో శనివారం ఇంటి,,ఇంటికి వెళ్ళి సభ్యత్వ నమోదు చేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి కేంద్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ,




మనమందరం చాలా అదృష్టవంతులమని ఓ గొప్ప రాజకీయ పార్టీ లో పని చేసే అవకాశం వచ్చిందన్నారు . ఇందుకోసం పార్టీ ఇచ్చిన సభ్యత నమోదు కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగ్యస్వామ్యలు చేయాలన్నారు. రానున్న ఎన్నికలైనా సరే బిజెపి పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.నేడు ముఖ్యంగా యువత మేధావులు బీజేపీ పార్టీలో అధిక సంఖ్య లో సభ్యులుగా చేరి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణంలో భాగస్వామ్య అవడం అవసరం ఎంతైనా వుంది భవిష్యత్తు రాజకీయాలు యువతదే అన్ని వర్గాల వారికీ సభ్యత్వం నమోదు చెయ్యాలి అని రాష్ట్రము లో అదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలం,లో సభ్యత్వం నమోదు ఎక్కువ మొత్తంలో చేయాలి రాబోవు రోజులలో రాష్ట్రములో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది అందుకు కార్యకర్తలు అందరు కష్టపడాలి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గోరబడ్ బాలాజి, ప్రహ్లాద్, మానిక్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యత్వ నమోదు

**భైంసా రూరల్,సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ ఠాగూర్ దత్తు సింగ్, ముధోల్ నియోజకవర్గం డైరెక్టర్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భైంసా మండల




వైస్ చైర్మన్ గా మాటేగాం గ్రామానికి చెందిన తోడిశెట్టి వెంకటేష్ ను నియమించి అనుమతి పత్రం ఐడి కార్డును అందజేశారు.అదేవిధంగా లోకేశ్వరం మండలం చైర్మన్‌గా పడిద సురేష్‌ను నియమిస్తూ అనుమతి పత్రం ఐడి కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాటేగాం గ్రామ మాజీ సర్పంచులు లక్ష్మణరావు పటేల్,మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి గ్రామస్తులు గణపతి,రవి,సాయి, శ్రీకాంత్ రెడ్డి,అనిల్,ఆనంద్ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రావు

**తలమడుగు, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల నూతన విద్యాశాక అధికారిగా గంద్ర వెంకట్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు వారికి మండల రిసో ర్స్ సెంటర్ సిబ్బంది ఘన స్వాగతం తో పాటు శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందేలాగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం సన్మానం చేసిన సిబ్బందికి కృతజ్ఞతలు



తెలిపారు.కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది ప్రకాష్, విష్ణు, సాగర్, సోమన్న, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్ బీమా సమావేశంలో జిల్లా రైతు కరుణాకర్ రెడ్డి

**తలమడుగు సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**

ఫసల్ బీమా యోజన పథకం అమలులో భాగంగా హైదరాబాదులోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా రైతు కళ్లెం కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వచ్చే రబీ సీజన్ నుండి అమలు చేయబోతున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా



యోజన మరియు పునరుద్ధరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంలో పొందుపరిచే నియమ నిబంధనలపై సూచనలు సలహాలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల నుండి రైతులను వ్యవసాయ శాఖ ఆహ్వానించింది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా పండిస్తున్న పత్తి పంటపై బీమా పథకంలో పెట్టే నిబంధనలపై కళ్లెం కరుణాకర్ రెడ్డి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పంటల బీమా పథకం వచ్చే రబీ సీజన్ తో పాటు వచ్చే ఏడాది ఖరీఫ్ మరియు రబీ సీజన్ లకు కలిపి ఒకేసారి నోటిఫికేషన్ ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తుందని ఆయన తెలిపారు.

## సికిల్సెల్ నిర్మూలనకు సహకరించాలి
## - డాక్టర్ వినయ్ ఉప్రే

**వాంకిడి, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

సికిల్సెల్ వ్యాధి నివారణకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని మండల వైద్యాధికారి డా.వినయ్ ఉప్రే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నేషనల్



సికిల్సెల్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పంచాయతి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యూ పరంగా వచ్చే ఈ వ్యాధిని నివారించాలంటే దీనిని ప్రారంభ దశలోనే గుర్తించాలని అన్నారు. దీర్ఘ కాలిక రక్తహీనత, ఎముకలలో తీవ్రమైన నొప్పి వంటి లక్షణాలతో ఎవరైన ఉంటే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్సకు అనుకూలంగా ఉంటుందని, అలాగే భవిష్యత్తు తరాలకు వ్యాపించకుండ అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఖాజా అజిజుద్దిన్, ఎంఈవో శివచరణ్ కుమార్. ఏపివో శ్రావణ్ కుమార్. హెచ్ఇవో రవిదాస్, వైద్య సిబ్బంది. పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్

**భైంసా రూరల్,సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 117 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ చేసిన కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమని, చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ అందరికీ ఆదర్శమని,విద్యార్థులు విద్యార్థి దశ నుంచే దేశభక్తి, సామాజిక గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు.ఉపాధ్యాయులు గణపతి,పండరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వేదికలో బయటపడ్డ పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ ,టెక్నికల్ అసిస్టెంట్ పొరపాట్లు

**ఇచ్చోడ సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా వేదిక లో 100 రోజుల ఉపాధి పనిలో భారీగా అవకతవకలు ఇచ్చోడ మండల కేంద్రంలోని 32 గ్రామపంచాయతీలలో ఎడిట్ వారు నిర్వహించిన వివరా




సేకరణలో బయటపడ్డ 100 రోజుల ఉపాధి హామీ పనులలో ఎఫ్ ఎ, టెక్నికల్ అసిస్టెంట్ పంచాయితీ సెక్రటరీ ల నిర్లక్ష్యం వలన ఏర్పడిన అవకతవకలు పలు గ్రామాల ఎఫ్ ఏ అలాగే టి ఏ పేమెంట్ల పొరపాటులను ఎడిట్ వారు ఎత్తి చూపడం వలన ఎస్,ఆర్, పి తిరుపతి అఫ్,ఏ టి,ఏ లకు పేమెంట్ రిక్వెరీ చేయాలని సూచించారు. చేయని యెడల దానికి మీరే బాధ్యులని సూచించారు. ఈ ప్రజా వేదికలో పొరపాట్లు మళ్లీ జరగకుండా విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎస్ ఆర్ పి తిరుపతి ఎంపీడీవో కొండ లక్ష్మణ్ ఏపీవో నరేందర్ గౌడ్ డిఆర్పిఎస్ అశోక్,సుధాకర్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ గ్రూప్ ఆధ్వర్యంలో
# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**తలమడుగు సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**

షహిద్ భగత్ సింగ్ అడుగుజాడలో వారు చెప్పిన బలమైన మాటల వైపు నేటి యువత నడవాలని టైగర్ గ్రూప్ అధ్యక్షులు



గోపాల్ యాదవ్ అన్నారు. అదిలాబాద్ పట్టణంలోని భగత్ సింగ్ చౌక్లో స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 117 జయంతి వేడుకలను ఘనంగా టైగర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రూప్ సభ్యులు విగ్రహానికి పూలు అర్పించి వారికి ఘనంగా అని వాళ్ళు అర్పించారు. ఆయన మార్గంలో ప్రతి ఒకరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టైగర్ గ్రూప్ జిల్లా అధ్యక్షులు గోపాల్ జాదవ్,బట్టు మహేష్, శశికాంత్ సాయి కుమార్, జాదవ్ డిఎం, దినేష్ తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలియజేయాలి
## - తహశీల్దార్ రియాజ్ అలీ.

**వాంకిడి సెప్టెంబర్ 28.సూర్య మేజర్ న్యూస్.**

ఓటరు జాబితలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ రియాజ్ అలీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితలో పేర్లు లేకపోయినా, వేరే ప్రాంతంలో నమోదు అయి ఉన్నా ఎంపిడివో కార్యాలయంలో ఫిర్యాదు చేసుకోవాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా సహరించాలని కోరారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 గురించి వివరించారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే ముందుగానే వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రావణ్ కుమార్. ఆర్పి మాజిత్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం 29 సెప్టెంబర్ 2024

### రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన

## ఆశ్రమ ఉన్నతపాఠశాల విద్యార్థినిలు

**నేరడిగొండ సెప్టెంబర్28 సూర్య మేజర్ న్యూస్ :**

క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జోనల్ రాష్ట్ర స్థాయిలోనే కాకుండ జాతీయ స్థాయిలో రాణించాలని కుంటాల ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాధవ్ అంబారావు అన్నారు.ఈ నెల 27వ తేదీన ఆదిలాబాద్ జిల్లా



ఉట్నూర్ కెబి కాంప్లెక్స్ మైదానంలో నిర్వహించిన జోనల్ స్థాయి కబడి ఖోఖో వాలీబాల్ క్రీడా పోటీలో నేరడిగొండ మండలంలోని కుంటాల గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు వాలీబాల్ ఖోఖో కబడి క్రీడా పోటీలో అత్యంత ప్రతిభ కనబరచి ఏకంగా ఒకే పాఠశాల నుండి 9మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలో ఎంపికయ్యారు. శనివారం రోజున వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాధవ్ అంబారావు తోపాటు ఫిజికల్ డైరెక్టర్ రూపావత్ ప్రతాప్ సింగ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

### ... డిటి ప్రభాకర్



**తలమడుగు ,సెప్టెంబర్ 28 ,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ విద్యార్థులకు మంచి విద్యను బోధించాలని డిప్యూటీ తాసిల్దార్ ప్రభాకర్ అన్నారు. తలమడుగు మండలంలోని చర్లపల్లి మరియు ఝరి పాఠశాలలను శనివారం రోజు తనిఖీ చేయడం జరిగింది పాఠశాలలతో పాటు అంగన్వాడీ లను తనిఖీ చేశారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం గుడ్లు, బాలామృతం అందించాలని మంచి విద్యను బోధించాలని పరిశుభ్రత పాటించాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. డిప్యూటీ తాసిల్దార్ ప్రభాకర్ తో పాటు ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఆయాలు ఉన్నారు.

### ఓటర్ జాబితా విడుదల చేసిన మండల ఎంపీడీవో

**తలమడుగు సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంతో పాటు 29 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఓటర్ జాబితాలను ఎంపీడీవో చంద్రశేఖర్ శనివారం రోజు విడుదల చేశారు.అన్ని గ్రామపంచాయతీ లకు పంపించామని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.గ్రామపంచాయతీ నోటీసు బోర్డు పైన తమ పేర్లను సరి చూసుకోవాలని ఓటర్లకు తెలిపారు. నోటీసు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.స్థానిక ఎన్నికలు జరిగే సమయానికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కూడా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని దీనికోసం ఆన్లైన్ అప్లికేషన్ అందించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాజీ ఎంపిటిసి ముచ్చ రేఖరఘు ఎంపీఓలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



### కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న

## ఏఐటీయుసి నాయకులు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

ఏఐటీయుసి సంఘం నాయకులు ప్రతి గేటు మీటింగ్ లో కార్మికులను తప్పుదోవ పట్టిస్తు సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టియుసి సంఘాన్ని విమర్శించడాని శనివారం ఏరియా ఐఎన్టియుసి కార్యాలయంలో



నిర్వహించిన సమావేశంలో ఐఎన్టియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనరల్ మజ్దూర్ కార్మికులకు సర్ఫేస్ డిపార్ట్ మెంట్ కు ట్రాన్స్ఫర్ ల విషయంలో స్థానిక ఎమ్మెల్యే కల్పించుకొని సుమారు 10 మందికి పరిశీలించుమని యాజమాన్యానికి రిప్రేజెంటేషన్ ఇవ్వగా ఎమ్మెల్యే వల్లనే ప్రమోషన్లు ఆగిపోయినవని తప్పుడు ప్రచారం చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న ఏఐటీయూసీ యొక్క చర్యను ఖండిస్తున్నామన్నారు. ఇటీవల ఆర్కె-7 గనికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అనుమతులు లేక ప్రగతి ఆగిపోయే దశలో ఫారెస్ట్ వాళ్లతో మాట్లాడి క్లియరెన్స్ ఇప్పిస్తేనే గని జీవితకాలం పెరిగిందని మర్చిపోవద్దని, ఎమ్మెల్యే కార్మిక ప్రాంతాలలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా వాటి దరఖాస్తులను యాజమాన్యం కు పంపించి పరిశీలించమని పనులు అయ్యే విధంగా చేయడం, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ప్రతి గ్యారెంటీ పథకాన్ని అమలు పరచడం ప్రభుత్వ అధికారులతో అయినా,సింగరేణి అధికారులతో అయినా చర్చించి ప్రజలకు మేలు జరిగేటట్లు చూడడం ఒక శాసనసభ్యుడిగా కనీస బాధ్యతగా పరిగణించాల్సింది పోయి పరిజ్ఞానం లేక రాజకీయ జోక్యం అని తప్పుదోవ పట్టేటట్లు గనులపై ప్రచారం చేయడాన్ని తప్పుపట్టారు ఇటీవల ప్రకటించిన సంస్థ లాభాల వాటా కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, యూనియన్ నాయకులతో చర్చించి యూనియన్ నాయకుల సమక్షంలో అందరిని ఏకతాటి మీదికి తెచ్చి లాభాల వాటా ప్రకటించడం రాజకీయ జోక్యం అవుతుందా అని ప్రశ్నించారు. గత 10 సంవత్సరాల టీబీజీకేఎస్ హయాంలో ఏనాడైనా లాభాలు ప్రకటనలో యూనియన్ నాయకులు పాల్గొన్నారా ఆత్మ విమర్శన చేసుకోవాలని, టీబీజీకేఎస్ వారు వాస్తవ లాభాల వాటా పంపిణీ జరగలేదని దయ్యాలు వేదాలు వల్లిస్తున్నారని ఇటువంటి ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణ శ్యామ్ ,సిహెచ్ భీమ్ రావు ,గరిగే స్వామి , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కలప స్మగ్లింగ్ కు పాల్పడితే జైలుకే

### - రేంజ్ ఆఫీసర్ హాఫీజోద్దీన్

**జన్నారం, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

ఎవరైనా కలప స్మగ్లింగ్ కు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అనుమానం లేదని ఇంధన్ పల్లి ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ హాఫీజోద్దీన్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిబ్బందిని



కళ్ళుగప్పి అడవికి వెళ్లి కలపను నరికితే కటకటాలు అనుభవించాల్సి ఉంటుందని ఇప్పటికైనా స్మగ్లింగ్ కు స్వస్తి పలికి ఇతర పనుల్లో నిమగ్నం కావాలన్నారు. ఇప్పటికే అనేకమంది స్మగ్లర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. భవితరాలకు అడవి ఎంతగానో ఉపయోగపడడానికి అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని అడవిని కాపాడుకోవాలని అన్నారు. కలప తరలిపోకుండా చెక్ పోస్టులపై ప్రత్యేకంగా పెట్టడం జరిగిందని రాత్రి పగలు అనే తేడా లేకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా స్మగ్లింగ్ కు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

### వ్యవసాయ పొలంలో

## 30 గంజాయి మొక్కలు స్వాధీనం

**ఇచ్చోడ, సెప్టెంబర్ 28 ,సూర్య మేజర్ న్యూస్**

మండలం కేంద్రంలోని గుబ్బ తండా శివారులోని కోవ హనుమంతుకు చెందిన భూమిని అతనికి వరుసకు అల్లుడు అయిన పెందురు మణిక్యరావు గత 3 సంవత్సర కాలం నుండి కౌలు చేయుచు ఈ సీజన్ లో ప్రత్తి పంట లో అంతర పంటగా గంజాయి



మొక్కలను సాగుచేయుచున్నదని సమాచారం రాగా ఇచ్చోడ,సిఐ భీమేష్, ఎస్సై తిరుపతి మరియు సిబ్బందితో కలిసి తనికిచేయగా సుమారు30 గంజాయి మొక్కలు దొరికినవి.వీటి విలువ 45,000/- వరకు ఉండును. ఇట్టి మొక్కలను స్వాదినపరుకొని కేసు నమోదు చేయడమైనది.

### స్వేరో మండల కమిటీ ఎన్నిక

## - మండల అధ్యక్షుడిగా లోకండీ భాస్కర్

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోనీ అంబేద్కర్ భవనంలో శనివారం స్వేరో మండల కమిటీ సమావేశం ను జిల్లా అధ్యక్షులు డాక్టర్ దోంగ్రె



సురేష్ ,జిల్లా స్వేరో మీడియా ఇంచార్జ్ దుర్గం విజయ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, ఎమ్మెస్ డబ్ల్యూ మమత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేరో అనే సంస్థ సామాజిక సేవ సంస్థ పార్టీలకు కానీ కులమతాలకు అతీతంగా పనిచేసే స్వచ్ఛంద సంస్థ,ముఖ్యంగా స్వేరో సంస్థ ఆర్థిక, అక్షరం, ఆరోగ్యం అనే అంశాల మీద పనిచేస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాలలో స్వేరో నెట్ వర్క్ విస్తరించి ఉందని తెలిపారు. స్వేరో సంస్థ పది కమాండ్మెంట్స్ తో పని చేస్తుందని వివరించారు. అనంతరం మండల బాడీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా లోకండే భాస్కర్ , ఉపాధ్యక్షులుగా డోకే రాకేష్,జనరల్ సెక్రటరీ షేక్ షారుక్ ఖాన్,,సోషల్ మీడియా ఇన్చార్జి జాడి కార్తీక్, ట్రెజరీ రాంటెంకి రాజు ,స్పాక్ పర్సన్,అశోక్,ఎక్సెటివేట్ ఎడ్ల అశోక్,రౌతు సుదర్శన్,గులాబ్,జాయిన్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో సభ్యులు రౌతు గౌతం,శ్యాం రావ్ తదితరులు పాల్గొన్నారు.

## నోటీస్ బోర్డ్ పై ఓటర్ తుది జాబితా

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ఎన్నికల సంఘం, కలెక్టర్ (పంచాయతీ వింగ్) ల ఆదేశం ప్రకారం 28/09/2024 (శనివారము) మండల ప్రజా పరిషత్ చింతలమానెపల్లి పరిధిలోని గ్రామ పంచాయతీల యొక్క వార్డు తుది ఓటర్ల జాబితా వార్డు వారిగా అన్ని గ్రామ పంచాయతీల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డుపై ప్రచురించడం జరిగిందనీ ఎంపీడీవో కోట ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.



## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్

### - పిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉండాలి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలోని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్‌లను



రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ సర్ప్రైజ్ విజిట్‌లో భాగంగా ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్,ప్రజలతో,




ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, మిస్సింగ్ , క్రైమ్ కేసులలో ఆధారాలు సేకరణ, ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఓపి ప్రకారం విచారణ, ఆధారాలను, సాక్ష్యాలను సేకరించడం ప్రధానమైన సాక్షులతో వెంటనే మాట్లాడి వివరాలు సేకరించాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, రాబోయే పండుగల సమయంలో బందోబస్తు ఏర్పాటు,కాలనీ,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు,డిసిలు, సస్పెక్ట్ షీట్స్‌ల ఇళ్లను, పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి అని తెలిపారు, సీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని



సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది దయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి , ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి




**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని భగత్ సింగ్ యువత సభ్యులు అందే శ్రీకాంత్, రాయబారపు కిరణ్ లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో భగత్ సింగ్ యువత, రామన్ కాలని యువత ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, మిఠాయిలు పంచిపెట్టి భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం అంతమవుతేనే స్వాతంత్రం వర్ధిల్లుతుందని భగత్ సింగ్ నమ్మారని, విద్యార్థులు సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం శాంతితోనే కాకుండా పోరాటలతో సైతం సాధించవచ్చునని ఉద్దేశ్యంతో పోరాటం చేసి, 23 ఏళ్ల అతిపిన్న వయస్సులో అమరుడైన భగత్ సింగ్ నుండి నేటి యువత నేర్చుకోవాల్సింది చాలా ఉందని తెలిపారు. యువత నేటి కాలంలో పక్కదారి పట్టకుండా సరైన దారులు నడుస్తూ మార్పుజమే సమాజ సమస్యలకు పరిష్కారం చూపుతుందని భావించిన భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువత సభ్యులు పాల్గొన్నారు.

### దేగాం గ్రామంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి

**భైంసా రూరల్,సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ యువకుడు గంగాధర్రొల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో వీరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దేగాం గ్రామ యువకులు,పెద్దలు తదితరులు ఉన్నారు.

## దమ్మ చక్ర యూత్ నూతన కమిటీ ఎన్నిక

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మిలింద్ నగర్ కాలనిలోని త్రిరత్న బుద్ధవిహార్ లో పూజ్య భంతే జీవక్ ధమ్మచక్ర యూత్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వాగ్మారే నవీన్,ఉపాధ్యక్షులు మస్కే అన్విత్,ప్రధాన కార్యదర్శి గోప్కే అరవింద్, కోశాధికారి వాగ్మారే శక్తి,సంయుక్త కార్యదర్శి కాంబ్లే రూతిక్ లను నియమించారు.ఈ సందర్భంగా పూజ్య భంతే జీవక్ మాట్లాడుతూ.గౌతమ బుద్ధుడు, భారత రాజ్యాంగ నిర్మాత బి.అర్ అంబేద్కర్ ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేసేలా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మిలిందనగర్ కాలనీ వాసులు శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో అంబేద్కర్ వారసులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బోధనలో మెలుకువలు పాటించాలి

### -మండల విద్యాధికారి సుభాష్

**భైంసా రూరల్,సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని ప్రాథమిక, పాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు బోధిస్తున్నటువంటి ఉపాధ్యా యులకు మౌలిక భాషగణిత సామర్థ్యాల సాధన( ఎఫ్.ఎల్.ఎన్)పై రూమ్ టు రీడ్ ఆధ్వర్యంలో దేగాం ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు




చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.సుభాష్ మాట్లాడుతూ తెలుగు భాష బోధనపై సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని,అలాగే ప్రతి రోజు ప్రతి పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గ్రంథాలయం పీరియడ్ ఉండాలని అన్నారు.రూం టు రీడ్ స్వచ్ఛంద సంస్థ వారు అందిస్తున్నటువంటి గ్రంథాలయం పుస్తకాలను ప్రతి పాఠశాలలో సద్వినియోగం చేసుకోవాలని వాటి ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేలా చూడాలని అన్నారు.ఇందులో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఆర్పీలు జి.రాజేశ్వర్,హన్మాండ్లు, రూమ్ టు రీడ్ ప్రతినిధి సయ్యద, సిఆర్పి పోతన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యువత గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకోవాలి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**




ఆకలిని,శోకాన్ని నిర్మూలించాలన్నదే జాషువా ధ్యేయమని అడ్వకేట్, తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతే అన్నారు. శనివారం గుర్రం జాషువా జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో సంఘం కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజలింగు మాట్లాడుతూ వర్గ సంఘర్షణ, ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలన, దోపిడి వర్గాల పై తిరుగుబాటుజాషువా రచనలలో నిండుగా ఉండేదని ఆయన అన్నారు. అణిచివేతకు గురై ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సామాజిక దృక్పథంతో రచనలు చేసిన నవయుగ కవి చక్రవర్తి జాషువా అని ఆయన కొనియాడారు. యావత్మంది ప్రజల సుఖ సంతోషాల కోసం, అవమానం కాకూడదన్న లక్ష్యం కోసం జాషువా కవిత ఆక్రోశించేదని ఆయన అన్నారు. అందవిశ్వాసాలను, మత విద్వేషాలను జాషువా తీవ్రంగా నిరసించారని అన్నారు. చిత్తశుద్ధి లేని పెత్తందారులను, గుత్తేదారులను నిలదీసి జాషువా ప్రశ్నించేవారని ఆయన అన్నారు. సంఘసంస్కరణ ఆయన కావ్య లక్ష్యం అని, నేటి యువత అణిచివేతకు గురి కాకుండా, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని నిలబడాలన్నారు. యువత గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకొని, ఆయన లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో సంఘం సభ్యుడు ఆసం లవ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**ముధోల్,28సెప్టెంబర్: సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని మహాలక్ష్మి గల్లీలో భగత్ సింగ్ జయంతి వేడుకలను భ గత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లా డుతూ, భగత్ సింగ్ దేశ స్వ తంత్రం కోసం వీరోచిత పోరా టం చేసిన గొప్ప యోధుడన్నా రు. యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు . ఈ కార్యక్ర మంలో భాస్కరోళ్ల లవన్, సా యిలు, కనం రాకేష్, కృష్ణ, యూత్ సభ్యులు సాయికిరణ్, రాజు, శివ, రవి, మణికంఠ, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.




# విలువలు మరిచిన ఆధునిక విద్యా

మొదటి పేజీ తరువాయి...

## సంపాదనే పరమావదా...!

చదువు నేర్చుకోవడం కేవలం సంపాదన కోసమే అన్నట్లు నేటి ఆధునిక విద్యా రంగం వ్యవహారిస్తునది

ఈ పరిస్థితి గ్రామాల్లో, మండలంలో గల పాఠశాలలో నేకాదు సంవత్సరానికి రెండు మూడు లక్షలు ఫిజులు తీసుకునే నేషనల్ స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్ అని పేరుపేట్టుకున్న పెద్ద పెద్ద పాఠశాలలో కూడా దీనికి భిన్నంగా ఏమీ చదువులు లేవు. అరవతరగతి నుండే ఐ.ఐ.టీ సెలబస్ అంటూ పిల్లలలో ఒత్తిడి పెంచుతు పోతున్నారు.తోటి వారిని ప్రేమించడం, పెద్దవారిని గౌరవించడం తమకంటే చిన్న వారికి చేయొతనియడంలాంటి సంస్కార వంతమైన, మానవత్వంతొ కూడిన భావాలు ఈ పోటి ప్రపంచంలో మెల్లిమెల్లిగా కనుమరుగై ఏదేమైనా సరే అనుకున్నది సాధించాలానే ధోరణి పిల్లల్లో ఎక్కువ అవుతుంది.




## సృజనత్మజాతకు గుర్తింపు ఏది?

పిల్లల్లో సృజనాత్మకతను, విప్లవాత్మకమైన ఆలోచనలను రేకెత్తించి, వారి ఆలోచనలకు రూపాం ఇవ్వాల్సిన పాఠశాలలో కేవలం బట్టి చదువులకు మాత్రమే పరిమితమవుతున్నాయి.

పిల్లల ఆలోచనలను వారి ఇష్టఇష్టాలకు పాఠశాలలో ఎలాంటి గుర్తింపు లేక పొగ, ఉన్నది ఉన్నట్టు బట్టి చదువులకే ఎక్కువ ఒత్తిడి పెంచుతున్నారు.



నేటి ఆధునిక విద్యా రంగంలో పిల్లలను ముడిసరుకుగా వాడి అద్భుతలు చేయడం మానేసి వారిని ఒక ప్రచార సాధనాలుగా పాఠశాలలో వాడుకుంటున్నాయి.ఉద్యోగం రాకపోతే పనికిరాని వాడిగానే చూడటం సమాజంలో ఉద్యోగమే పరమావధి అని చెప్పే తల్లిదండ్రులు,టీచర్ల మధ్య మెల్లి మెల్లిగా పిల్లల సృజనాత్మకతమైన ఆలోచనలు, సంస్కారవంతమైన భావాలు చచ్చిపోతున్నాయి.

## సమాజం బాగుపడేదెలా..?

దీని ప్రభావం మెల్లిమెల్లిగా ఈ సమాజం మీద ప్రారంభమైంది. గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నతమైన పదవులలో ఉన్న వారు కూడా బెంచిల కింద చేతులు పెట్టి లంచాలు తీసుకుంటూ, తప్పుడు పనులు చేస్తున్నప్పుడు, అతడు నేర్చుకున్న విద్య, చేసే పని తప్పు అని ఆపలేకపోయినప్పుడు, నేర్చుకున్న చదువు దోచుకోవడానికి దాచుకోవడానికి తప్ప ప్రజలకు సేవ చేయడానికి పనికి రానప్పుడు విద్య నేర్చుకోవడం యొక్క పూర్తి ప్రయోజనం ఈ సమాజంకు అందనట్టేకదా.అలాంటప్పుడు చదువుకొని దొంగ కన్నా చదువుకున్న మేధావి ఈ సమాజంకు ఇంకా ఎక్కువ ప్రమాదకరం కాదంటారా.

దాహం తీర్చలేని నీరు, నీడనియ్యలేని వృక్షం లాగా సంస్కారం లేని విద్య ఎవరికి పనికిరాకుండా పోతే తన విలువను తాను విద్య కాపాడుకోగలుగుతుందంటారా.

## బాధ్యత ఎవరిది..?

ప్రజల జీవితాలను ఒక్క సంతకంతో మార్చగల ఎన్నో గొప్ప గొప్ప పదవులలో కూర్చోబెట్టే ప్రభుత్వ వ్యవస్థలు కూడా వ్యక్తి తెలివికి పరీక్షలు పెడుతున్నాయి తప్ప సమాజం పట్ల ప్రజల పట్ల వృత్తిపట్ల ఉన్న నైతిక విలువలను కాపాడగలడా అనడానికి ఎలాంటి పరీక్షలు పెట్టి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నయి.ఒకవేళ తెలివి మాత్రమే ఉద్యోగం ఎంపికకు అంతిమ లక్ష్యం అయితే అలాంటి తెలివైన వ్యక్తి తన అధికారం ను తప్పుడు పనికి వాడితే అప్పుడు సమాజం యొక్క పరిస్థితి ఏంటి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్టు చిన్నప్పుడు విలువలు, సంస్కారం నేర్పని పిల్లల పెద్దయ్ మాత్రం ఎం లాభం.

## ఆదర్శవంతమైన సమాజంను నిర్మించగలరా..?

మొత్తం సమాజంనే ప్రభావం చేయగల విద్యా వ్యవస్థను సరిదిద్దే బాధ్యత కలిగిన ప్రభుత్వలు తమకు ఏం పట్టనట్టు వ్యవహారిస్తున్నాయని. దీన్ని ఒక సామజిక సమస్యలా గుర్తించి విద్యార్థులకు విలువలతో కూడిన, సృజనంత్మక ధోరణిలో చదువు కొనసాగాలని కోరుకుందాం.

---

## మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిపూల మొక్క అందజేసి ఎస్సై

**ఇచ్చోడ ,సెప్టెంబర్ 28 ,సూర్య మేజర్ న్యూస్**

ప్రతిక్షణం అప్రమత్తతో ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించిన జిల్లా ఎస్పీ శనివారం సాయంత్రం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఏ తిరుపతి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి



బాధ్యతలను స్వీకరించడం జరిగింది. 2020 బ్యాచ్ కి చెందిన ఏ తిరుపతి బాసర జోన్ లోని నిర్మల్ జిల్లాలోని ముధోల్, జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, జగిత్యాల్ పట్టణ ఎస్హెచ్వో గా విధులను నిర్వర్తించి ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు శనివారం రోజు ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. మంచిర్యాల దండేపల్లి మండలానికి చెందిన ఏ తిరుపతి 18 సంవత్సరాల పాటు ఆర్మీలో విధులను నిర్వర్తించి దేశానికి సేవలందించడం గర్వకారణం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇచ్చోడ మండలం జిల్లాలోని కీలకమైన పోలీస్ స్టేషన్లో ఒకటిని, అసాంఘిక కార్యక్రమాలకు ఎలాంటి అవకాశం లేకుండా సంపూర్ణంగా కట్టడి చేస్తూ, 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటన జరిగిన సందర్భంలోనైనా సంఘటనా స్థలాలకు నిమిషాలలో చేరుకునే విధంగా ప్రతిక్షణం పూర్తి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.

## భగత్ సింగ్ అడుగూ జాడలో నేటి యువత నడవాలి - భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే

**ఇంద్రవెల్లి ,సెప్టెంబర్ 28 ,సూర్య మేజర్ న్యూస్**

స్వాతంత్ర సమరయోధుడు భరతమాత దాస్యశృంకలాల విముక్తికై ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని, నేటికీ ఆయన చేసిన పోరాటం స్ఫూర్తినిస్తోందని భీం ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ పేర్కొన్నారు.శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భీం ఆర్మీ,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా పలువురు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశ స్వాత్యంత్రం కోసం భగత్ సింగ్ అతి చిన్న వయస్సులో ఉరికంభం ఎక్కారని, ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించిన విప్లవధీరుడని పేర్కొన్నారు.నాడు ఆ మహనీయుడు రగిలించిన విప్లవజ్వాల నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదయాకమని అన్నారు.ప్రతి ఒక్కరూ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని,ఆ మహనీయుడు చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు.భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో తమ హక్కుల సాధనకై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం,మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావ్,జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతిష్,బహుజన సంఘాల నాయకులు,రాజవర్ధన్,సంజీవ్, శివాజీ,జితేందర్,బాపురావ్,సునీల్, రవి,దత్త,విక్రం,ఆరిఫ్,విద్యాసాగర్,రాజేందర్,సూరజ్,ఉమేష్, రోహిత్,ఆన్విత్,విశాల్,తదితరులు పాల్గొన్నారు.



---

## అనాధ మానసిక రోగికి దాతల సహకారంతో ఆదుకున్న మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఎం.ఆంజనేయులు

**లోకేశ్వరం,సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయి అనాధ అయిన మహేష్ దీనస్థితి గురించి తెలుసుకున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు విషయాన్ని సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది.ఆంజనేయులు పెట్టిన పోస్టును చూసి స్పందించిన దాతలు మన తెలంగాణ బాసర్ రిపోర్టర్ రవి పటేల్ 25 కిలోల బియ్యం,500 రూపాయలు,సిందే లక్ష్మణ్ 500,సముద్రాల సురేందర్ 500,ఫిరోజ్ పాషా 500 రూపాయలు ఇవ్వగా,మరికొంతమంది దాతల సహాయంతో దాదాపు 50 కిలోల బియ్యం 4నెలలకు సరిపోయి నిత్యవసర వస్తువులను మహేష్ పెద్దమ్మ నల్ల పోసానమ్మకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అనాధ అయిన మహేష్ ను దాతలు ఆదుకోవాలని,అలాగే సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వై.గంగాధర్,భుమేశ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా చేపట్టిన పనుల పరిశీలిన




**ఇంద్రవెల్లి,సెప్టెంబర్ 28 ,సూర్య మేజర్ న్యూస్**

ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పరిశీలను కోసం ఆసంస్థ చైర్మెన్ వెంకట్ రావ్ , సిఇఓ మధుకర్ లతో కలిసి శనివారం వాల్గొండ గ్రామంలో సందర్శించారు. ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా జరిగిన పనులను వాటి ఉపయోగం గురించి గ్రామస్థులతో సమావేశమై అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆదివాసుల అభ్యన్నతి కోసం సంస్థ గత 18సంవత్సరాల నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూగాది రావ్, లచ్చు పటేల్ సంస్థ ట్రస్ట్ సభ్యులు దిగంబర్. సంస్థ సభ్యులు ముత్యం శంకర్ దిగంబర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



### భూకబ్జా దారులపై చర్యలు తీసుకోవాలంటూ
# మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపీ ధర్నా

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఒకటవ వార్డు కన్నాల బస్తిలో టీడీపీ కార్యాలయ భూమి కబ్జా చేసిన వారిపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీ ఎన్ టీ యూ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.మనిరాంసింగ్ సింగ్, టీ డీ పీ నియోజకవర్గ ఇంచార్జ్ గద్దెల నారాయణ లు మాట్లాడారు. టిడిపి కార్యాలయ స్థలాన్ని కబ్జా చేసిన దాసరి అజయ్ పై పోలీసులకు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. స్థలాన్ని అక్రమించిన దాసరి అజయ్ సాలమ్మ పేరు మీద ఫేక్ పత్రాలు సృష్టించి మున్సిపాలిటీ లోని కొంతమంది అవినీతి అధికారులతో మిలాకత్ అయి నకిలీ ఇంటి నెంబర్లు సృష్టించడం జరిగిందని వారు ఆరోపించారు.ఇట్టి అవినీతి అధికారులపై మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకొని




దాసరి అజయ్ తన కబ్జాలో ఉంచుకున్న ఎనిమిది గంటల టిడిపి కార్యాలయ స్థలాన్ని పార్టీ వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ డీ పీ నాయకులు బొల్లు మల్లయ్య, మోసాడి గోపాల్, ఉపాధ్యక్షులు గైన తిరుపతి, శ్రీనివాస్, ఎస్ నవీన్ కుమార్, పొంతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ లోనే బస్సులు నిలపాలి

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

బస్ షెల్టర్ ఒక చోట, బస్సులు నిలిపేది ఒక చోట కావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, మున్సిపల్ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ లోనే బస్సులు నిలిపే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ శనివారం టిజిఆర్టీసీ మంచిర్యాల డిపో మేనేజర్ కు బహుజన సమాజ్ పార్టీ



(బీఎస్పీ) చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నేషనల్ హైవే అథారిటీ వారు నూతనంగా బస్సు షెల్టర్ సదుపాయం చేసినప్పటికీ బస్ షెల్టర్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపాకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. పాత బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపడంతో పాఠశాలకు చెందిన బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, లారీలకు అడ్డుగా నిలుపడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, ప్రమాదాల సైతం జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు నివారించేందుకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ లోనే బస్సులు నిలపాలని, అలాగే ఒక కంట్రోలర్ ను నియమించి, నిత్యం వందల సంఖ్యలో ప్రయాణించే ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రావు

**తలమడుగు సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల నూతన విద్యాశాక అధికారి గా గంద్ర వెంకట్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు వారికి మండల రిసో ర్స్ సెంటర్ సిబ్బంది ఘన స్వాగతం తో పాటు శారవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందేలాగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం సన్మానం చేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది ప్రకాష్, విష్ణు, సాగర్, సోమన్న, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా
### - భోస్లే నారాయణ రావు పటేల్

**ముధోల్,28సెప్టెంబర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భోస్లే నారాయణరావు పటేల్ అన్నా రు. శనివారం బైంసా పట్టణంలోని పా ర్టీ కార్యాలయంలో ముధోల్ మండ లంలోని విట్టోలి గ్రామస్తులు ఆయన ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా గ్రామంలో గ్రామ కమిటీ హాల్, రోడ్లు ,డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని మాజీ ఎమ్మె ల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పం దించిన ఆయన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం విట్టోలి గ్రామానికి చెందిన పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇం చార్జీ రావుల గంగారెడ్డి,కార్యకర్తలు నాగేష్, వంశీ, కాలేవార్ దిగంబర్, గం గాధర్ సాయినాథ్ తో పాటు తదితరులున్నారు.

## కాసిపేట 1ఏ టన్నల్ ను సందర్శించిన ఏరియా జిఎం దేవేందర్

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని కాసీపేట 1ఏ టన్నల్ ను శనివారం ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ సందర్శించి, గని కార్యాలయంలో వివిధ మ్యాప్ లను, ప్లాన్ లను పరిశీలించారు. అనంతరం గని మేనేజర్ భూశంకరయ్య తో కలిసి ఏరియా జిఎం జి దేవేందర్ కాసీపేట 1ఏ టన్నల్ పరిసరాలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి స్వీయ రక్షణతో పని చేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ భూ శంకరయ్య, గ్రూప్ ఇంజనీర్ రామ్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



### విప్లవ సింహం భగత్ సింగ్ ఆశయ బాటలో
# నేటి యువత పయనించాలి

**- బెల్లంపల్లి నూతన కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి - కాంటా చౌరస్తా కు అంబేద్కర్ చౌరసాగా నామకరణం చేయాలి - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి, ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు**



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పార్టీ,ఎఐఎఫ్డిఎస్, ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా 117 జయంతిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన,ప్రబోధించిన వీర కిశోరం,విప్లవ సింహం,యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని,ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని,అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని,ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని,కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని,అధికార మార్పు మాత్రమే జరిగిందని,తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం ఉద్యోగం,దున్నేవానికి భూమి,గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి,అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు, రైతులు,వ్యవసాయ కూలీలు,అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని,బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని,పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్,ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్,పోషన్న,షేక్ మహ్మద్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

